క్లుప్తంగా

గొర్రెలకాపరులకు సబ్సిడీ రుణాలు



రాపాక చిన్నారావును సన్మానిస్తున్న గొర్రెల పెంపకందారులు

పలాస: జిల్లాలోని గొర్రెల కాపరులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందిస్తుందని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా చైర్మన్ రాపాక చిన్నారావు చెప్పారు. గొల్లమాకన్నపల్లిలో తన నివాసం వద్ద అనంతగిరి గ్రామానికి చెందిన పలువురు గొర్రెలకాపరులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకాపరులకు కిట్లు, సబ్సిడీ రుణాలు, పశు బీమా తదితర సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోరాడ ధనరాజు, బందాపు తేజేశ్వరరావు, గండేటి సింహాద్రి, వెంకటయ్య, రంది షణ్ముఖ, పిట్ట దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులతో నైపుణ్యం



శిక్షణ పూర్తి చేసుకున్న సివిల్ విద్యార్థులు

టెక్కలి: శిక్షణ తరగతులతో నైపుణ్యం మరింత పెంచుకోవాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక కళాశాలలో 'అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు' అనే అంశంపై సివిల్ విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సివిల్ హెచ్ఓడీ పి.దినకర్, అసిస్టెంట్ హెచ్ఓడీ జీడీఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూతతో ఆర్థిక భరోసా



పిండిపిడియాలో ర్యాలీ నిర్వహిస్తున్న చేయూత లబ్ధిదారులు

మందస: మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. సిద్ధిగాం పంచాయతీ పిండిపిడియాలో శనివారం వైఎస్సార్ చేయూత ప్రీ లాంచింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మూడు విడతల్లో ఇప్పటికే ఒక్కొక్కరికి రూ.18750 వంతున రూ.56250 అందజేసినట్లు తెలిపారు. నాలుగో విడతలో కూడా రూ.18250 అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వీఓఏలు బొంగి లక్ష్మి, రాములమ్మ, స్వయంశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంటపాత్రలు



వంటపాత్రలను పంపిణీ చేస్తున్న ఎంఈఓలు

కోటబొమ్మాళి: జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిన ఆరు రకాల వంటపాత్రలను ఎంఈఓ-1, ఎంఈఓ-2లు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్ శనివారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని సూచించారు.

స్థలం కబ్జా



గోర్జిపోరంబోకు స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు

టెక్కలి: టెక్కలి పాలకేంద్రం వెనుక భాగంలో గోర్జిపోరంబోకు స్థలం కబ్జాకు గురైంది. పాల కేంద్రం నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న ఈ స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాలు చేస్తున్నారు. గతంలో ఇదే స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నిస్తే అప్పట్లో అధికారులు యుద్ధ ప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టారు. మళ్లీ ఇప్పుడు అదే స్థలంలో కబ్జాలు చోటుచేసుకుంటున్నాయి. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని స్థానికులు చెబుతున్నారు.

నేడు అశోక్ సంతాప సభ

పలాస: మండలంలోని మాకన్నపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జానపద కళాకారుడు సాలిన అశోక్‌కుమార్ సంతాప సభ ఆదివారం ఉదయం 10 గంటలకు స్వగ్రామంలో నిర్వహిస్తున్నట్టు సిక్కోలు జానపద కళా వేదిక ప్రచార కార్యదర్శి కుత్తుం వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. మాకన్నపల్లి గ్రామస్తులు, కళాకారులు, అశోక్ కుటుంబీకులు సంయుక్తంగా సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాకారులు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం

- గడపగడపకు మన ప్రభుత్వంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ



మామిడిపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పిరియా విజయ, సాయిరాజ్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట మండలం మామిడిపల్లి సచివాలయం పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాల్లో కలిపి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల మనసులు గెలుచుకున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో గ్రామాల్లో పేదల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం తపిస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్ధాన శ్రీకృష్ణ, సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీలు పొడుగు కామేష్, దున్న మాధవరావు, పార్టీ నాయకులు జి.తాతారావు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం



పథకాల లబ్ధిని వివరిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకే నవరత్న పథకాలు అమలు చేస్తున్నారని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శనివారం పెద్దబమ్మిడి సచివాలయం పరిధిలోని ఎత్తురాళ్లపాడులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మౌళిక సదుపాలయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, దువ్వాడ హైందవి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్ సుంకరి జనార్దనరావు, గురువెల్లి కేశవరావు, సనపల కృష్ణమూర్తి, బమ్మిడి గణపతి, బొనె ఎల్లయ్య, పూజారి లక్ష్మణరావు, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, ఎంపీటీసీలు వాన అప్పారావు, పూజారి సత్యం,సింగూరు వాసు,జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ గెడ్డవలస నాగభూషణరావు, సోషల్ మీడియా కన్వీనర్ సింగూరు నారాయణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, రాంపాత్రుని శివారెడ్డి, ఎ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి: మండలంలో పూర్తిగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ కాలంలో వరిసాగు జరగలేదని, దీన్ని దృష్టిలోకి తీసుకొని కంచిలిని కరువు మండలంగా ప్రకటించాలని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావును ఇదే విషయమై సభ్యులు కోరడంతో ఆయన కూడా ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామన్నారు. ఐసీడీస్ పనితీరుపై చర్చ సందర్భంగా పలు అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు బాగాలేదని ఎంపీపీ, పలువురు సభ్యులు పేర్కొన్నారు. ముఖ్యంగా మఠం కంచిలి, కంచిలి అంగన్‌వాడీ కేంద్రాలు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో నిబంధనలకు విరుద్ధంగా కనీసం బోర్డులు కూడా లేకుండా నిర్వహిస్తున్నారని, వీటిని వేర్వేరుగా రెండు కేంద్రాల్లో నిర్వహించాలని సూచించి నాలుగు నెలలైనా ఆ దిశగా చర్యలు చేపట్టలేదని ఎంపీపీ అసహనం వ్యక్తంచేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ అధ్యక్షుడు బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ప్రత్యేక ఆహ్వానితులు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాసి ధర్మారావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సీడీపీఓ గోవిందరాజులమ్మ, ఏపీఓ జి.ధనుంజయ, ఎంపీటీసీ జామి జయ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్‌మెంట్ వయసు పెంచాలని వినతి



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందిస్తున్న డీఎస్సీ-1998 ఉపాధ్యాయులు

కవిటి: దశాబ్దాల తరబడి ఎదురుచూపులతోనే ఉన్న తమ జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎప్పటికీ తాము రుణపడి ఉంటామని డీఎస్సీ-1998 ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం కొత్తపుట్టుగలో ఎమ్మెల్సీ నర్తు రామారావును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి వినతిపత్రాన్ని అందజేశారు. చాలా మందికి సర్వీసు అతి తక్కువ కాలం మాత్రమే ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి న్యాయం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుడ్డెపు కామేష్‌రెడ్డి, పాలిన చిరంజీవి, పూడి సురేష్‌కుమార్, హిలంబరావు, మధుసూదనరావు, పట్టాభి, బి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల వితరణ



వస్త్రాలు పంపిణీ చేస్తున్న కోట్ని విజయ, సభ్యులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని నలభైమంది పేదలకు వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం వస్త్రాలు పంపిణీ చేశారు. కాశీబుగ్గ కళింగ కోమటి సంఘం కార్యాలయంలో సంఘ యువజన విభాగ అధ్యక్షుడు కోట్ని విజయ్ చేతులమీదుగా వీటిని అందజేశారు. కార్యక్రమంలో కళింగ కోమటి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణ



ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: బొగాబెణి గ్రామానికి చెందిన దివ్యాంగుడు కుణితి హరిచంద్రో అలియాస్ రంగడుకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ట్రై సైకిల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో తనకు ట్రై సైకిల్ కావాలని అభ్యర్థించడంతో భవిత కార్యాలయ ఉపాధ్యాయుడు టి.చంద్రశేఖర్ చొరవతో ఈ ట్రై సైకిల్‌ను అందించినట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గణప సింహాచలం,వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

యాదవులను బీసీ-బీలో చేర్చాలి



కృష్ణమూర్తికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న యాదవ సామాజికవర్గాన్ని బీసీ-బీ కేటగిరీలో చేర్పించాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు విశాఖపట్నంలో శాసన మండలి విప్, ఉత్తరాంధ్ర యాదవ సంఘం నేత జంగ కృష్ణమూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు.

భూహక్కు పత్రాల పంపిణీ



పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి శనివారం రైతులకు భూహక్కు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మేరుగు సూర్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, కనకరాజు, మల్లేష, హరికృష్ణ, దివాకర్, చంద్రయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో శిక్షణ



సాధనలో పాల్గొన్న అభ్యాసకులు

కాశీబుగ్గ: పలాస సత్యసాయి మందిరంలో శనివారం ప్రత్యేక సాధన శిబిరం నిర్వహించారు. ఇన్‌చార్జి జామి చిరంజీవి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో ఓంకారం, బాలవికాస్, సంకీర్తనలపై 72 మందికి శిక్షణ అందించారు.

కార్యక్రమంలో ఆధ్యాత్మిక కో-ఆర్డినేటర్ అనాది గుప్తా, బైరాగి మాస్టర్, జగదీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ వైద్య శిబిరానికి స్పందన

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో శనివారం క్లబ్ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. 300 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సామాజిక ఆస్పత్రి విశ్రాంత సూపరింటెండెంట్ ఇ.లక్ష్మీనారాయణ, రోటరీ ప్రతినిధులు పి.వి.కృష్ణారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి ఉత్సవాలకు భారీ బందోబస్తు



ఎస్ఐ మహమ్మద్ అలీ

కోటబొమ్మాళి: ఈ నెల 17 నుంచి 19 వరకు జరగనున్న కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాలకు 400 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ అలీ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మట్లాడుతూ ఉత్సవాలలకు లక్షలాది మంది భక్తులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వస్తున్నందున నిరంతరం డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉత్సవాల నిర్వహణ, బందోబస్తుపై రూట్‌మ్యాప్‌ను తయారుచేసి ఎస్పీకి అందజేసినట్లు వివరించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా నాలుగు చోట్ల పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశామన్నారు. స్థానికులు, భక్తులు సహకరించాలని ఎస్ఐ కోరారు.

గ్రామాలకు అమ్మవారి విగ్రహాలు



అమ్మవారి విగ్రహాలను వాహనాలపై తీసుకువెళ్తున్న భవానీస్వాములు

టెక్కలి: దసరా ఉత్సవాల నేపథ్యంలో పట్టణాల నుంచి గ్రామాలకు అమ్మవారి విగ్రహాలు తరలివెళ్తున్నాయి. ఆదివారం నుంచి దసరా ఉత్సవాల ప్రారంభం నేపథ్యంలో టెక్కలి పట్టణంలో రూపుదిద్దుకున్న అమ్మవారి విగ్రహాలను సొంత గ్రామాలకు తరలించారు.

శరన్నవరాత్రి వేడుకలకు సిద్ధం



గొంద్యాలపుట్టుగలో భూలోకమాత గుడి

కవిటి: మండలంలోని గొంద్యాలపుట్టుగలో వెలసిన భూలోకమాత ఆలయం, కవిటి, రాజపురం గ్రామాల్లో వెలసిన కనక దుర్గాలయాలు, కవిటి బస్టాండ్, రాజపురం బస్టాండ్‌లలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఈ నెల 15 నుంచి 23 వరకు ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యుత్ దీపకాంతులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. తొమ్మిదిరోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించనున్నారు.

17న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

సోంపేట: మండలంలోని ఇస్కలపాలెంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 17న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.3016, రూ.2016, రూ.1016, జ్ఞాపికలు అందజేయనున్నట్లు తెలిపారు ఆసక్తి కలిగిన వారు 7287003875, 6302185843, 8897293019 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఈ-క్రాప్ నమోదు గడువు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న వంకల మాధవరావు

పలాస: ఈ-క్రాప్ పంటల నమోదు గడువు పెంచాలని సి.పి.ఐ.ఎం.ఎల్. న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్టోబరు 30 వరకు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని గుర్తుచేశారు. ఆధార్ లింకు లేని వాళ్లకు కూడా లింక్ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జీడి, మామిడి రైతులు పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు.నాయకులు జుత్తు వీరాస్వామి, షణ్ముఖరావు, సోమేశ్వరరావు, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో పల్లెనిద్ర



సోంపేట: జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శనివారం రాత్రి మామిడిపల్లిలో పల్లెనిద్ర నిర్వహించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలన పట్ల మహిళలు సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆనందించారు.

పల్లెనిద్రలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

క్రికెట్‌లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



వర్ధమాన క్రికెటర్లకు సూచనలిస్తున్న రవిశంకర్ చలం

టెక్కలి: క్రికెట్ ఆటలో నైపుణ్యాలను, మెలకువలను శిక్షణలో పెంపొందించుకోవాలని మాజీ రంజీ ఆటగాడు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ మెంటార్ రవిశంకర్ చలం అన్నారు. జిల్లాలోని క్రికెట్ సబ్ సెంటర్ల పరిశీలనలో భాగంగా టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం వద్ద ఉన్న క్రికెట్ నెట్స్‌ను శనివారం పరిశీలించారు. ఆయా విభాగాల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్ధమాన క్రికెట్ క్రీడాకారులతో మాట్లాడారు. కఠోర దీక్షతో శ్రమిస్తే తప్పక విజయం సొంతమవుతుందన్నారు. క్రికెట్ అభివృద్ధికి జిల్లా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శాస్త్రి, హసన్‌రాజా షేక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.అనంతరం క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కె.కొత్తూరు సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలించారు. కార్యక్రమంలో నార్త్ జోన్ సెలెక్టర్ దీపక్, శిక్షకులు శ్రీనివాస్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికుడికి సన్మానం



నరసింహమూర్తిని సత్కరిస్తున్న స్థానికులు

ఇచ్ఛాపురం: ఇండియన్ ఆర్మీలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి హానరరీ కెప్టెన్‌గా పదవీ విరమణ పొందిన దక్కత నరసింహమూర్తి(సుమన్)ని శ్రీసురంగి రాజా క్రీడామైదానంలో శనివారం తోటి మిత్రులు, స్థానిక యువకులు, క్రీడాకారులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. 30 ఏళ్ల విధులు నిర్వర్తించినందుకు సేవలు కొనియాడారు. ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో దాసరి ఉమాశంకర్, రాజు, డి.గోపి, తిప్పన లక్ష్మణ్ రెడ్డి, యోగి, బుజ్జి, మురళీధర్, వెంకటరమణ, శంకర్, శ్రీను, లోహిదాస్, రామారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

చికిత్సకు ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న సమితి ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామానికి చెందిన బొడ్డు రమేష్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న దిబ్బవానిపేటకు చెందిన సీ ఫేరర్స్ సేవా సమితి ప్రతినిధులు శనివారం రూ.15వేలు సాయం అందించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు జోగారావు, రామకృష్ణ, రాంబాబు, అశోక్, సింహాచలం, కృష్ణ, షణ్ముఖరావు, కామయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

కోటబొమ్మాళి: మండలంలోని పెద్దబమ్మిడి గ్రామానికి చెందిన రుప్ప సింహాచలంపై అతని అన్నయ్య రుప్ప మోహనరావు, అతని కుమారుడు శ్రీను కలిసి దాడి చేసినట్లు బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తండ్రి రుప్ప ఎర్రయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో పండిన వరిచేను కోత విషయంలో మోహనరావు, సింహాచలం ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింహాచలంను జెడ్పీటీసీ దుబ్బ వెంటరమణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య పరామర్శించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ తెలిపారు.

శ్మశానవాటిక ఏర్పాటుకు వినతి

ఇచ్ఛాపురం రూరల్: తమ సామాజికవర్గానికి ప్రత్యేక శ్మశాన వాటిక కేటాయించాలని సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన దళితులు కోరారు. ఈ మేరకు శనివారం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ప్రతినిధులు నందూరి రవి, బి.నాగేష్, కొప్పల హేమంత్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలాల అమావాస్య పూజలు



కంచిలి: మండల వ్యాప్తంగా పోలాల అమావాస్య పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇళ్లల్లో మహిళలు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. స్థానిక కంచమ్మతల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.